RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

శుక్రవారం 23 జనవరి 2026 quicktodaynews.com



## డీఏ బకాయిలు వ్యక్తిగత పీఎఫ్ ఖాతాలకు జమచేయాలి

**- జెడ్పీ సీఈవోకు విన్నవించిన ఏపీటీఎఫ్**



**అనంతపురం, జనవరి 22, (క్విక్ టుడే న్యూస్):**

ఉపాధ్యాయులకు డీఏ బకాయిలు వారి వ్యక్తిగత పీఎఫ్ ఖాతాలకు జమచేయాలని ఏపీటీఎఫ్ నాయకులు జెడ్పీ సీఈవో శివ శంకర్ ను కోరారు. ఉపాధ్యాయుల పీఎఫ్ ఖాతాలకు డీఏ బకాయిలు జమ రాకపోవడంపై స్థానిక జెడ్పీ కార్యాలయంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ కుమార్, అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు నరేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి జి మోహన్ రెడ్డి, కార్యదర్శి రామకృష్ణ , రాష్ట్ర కౌన్సిలర్ ఓబులేష్ , జిల్లా మాజీ అధ్యక్షులు బొలికొండ చంద్రశేఖర్ , గోవర్ధన్ సీఈవో శివ శంకర్ ను గురువారం కలసి వినతి పత్రం అందజేశారు. దీనిపై సీఈవో వెంటనే స్పందించి సంబంధిత సెక్షన్ వారిని పిలిపించి వీలైనంత త్వరగా బకాయిలను ఉపాధ్యాయుల పీఎఫ్ ఖాతాల్లోకి జమ చేయమని ఆదేశించారు .

## తండాలో నీటి సమస్యను పరిష్కరించండి

**- తండావాసులతో కలసి ఎంపీడీవోను కలసిన క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్**



**శ్రీ సత్యసాయి జిల్లా (ముదిగుబ్బ), జనవరి 22, (క్విక్ టుడే న్యూస్) :**

అడవి బ్రాహ్మణపల్లి తండాలో నెలకొన్న తాగునీటి సమస్యను త్వరగా పరిష్కరించాలని తెలుగు దేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ ఎంపీడీవోను కోరారు. గ్రామంలో చాలా రోజుల నుంచి నీటి సమస్య ఉందని గ్రామంలో నీటి వసతి లేని కారణంగా గ్రామంలో ఉన్న మూడు బోర్లను కలిపి పైప్ లైన్ చేసి నీరు ఇవ్వాలని చెప్పారు. ఈ సందర్భంగా తుమ్మల మనోహర్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ తో చర్చించి గ్రామ సమీపంలో గల యోగి వేమన జలాశయం నుంచి నీటిని శుద్ధి చేసి గ్రామానికి సరఫలా చ్చేసే యోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు.

## నవ సమాజ నిర్మాణంలో జర్నలిస్టులది కీలక పాత్ర

**ప్రజా సాక్షి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన తుంగతుర్తి రవి**




**మేడిపల్లి, జనవరి22 (క్విక్ టుడే న్యూస్):**

నవ సమాజ నిర్మాణంలో జర్నలిస్టులది కీలక పాత్ర అని బోడుప్పల్ సర్కిల్ పిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి అన్నారు. గురువారం ఆయన తన కార్యాలయంలో ప్రజా సాక్షి దినపత్రిక 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ సమస్యలను తన బాధ్యతగా భావించి జర్నలిస్టులు ముందుకునడవడం అభినందనీయమని తెలిపారు. ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు వారధిగా ఉంటూ సమస్యలను పరిష్కరించడంలో ముఖ్యపాత్ర వహిస్తారని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రజా సాక్షి దినపత్రిక నిజాలు నిర్భయంగా రాయడంలో ముందుంటుందని ఆయన కొనియాడారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో క్విక్ టుడే తెలుగు దినపత్రిక ఎడిటర్ జిల్లాల బుచ్చిరెడ్డి, నమస్తే హైదరాబాద్ దినపత్రిక ఎడిటర్ గోడిశాల సోమయ్య, రాజపేట నవీన్ చారి, జిఎం కిషోర్, ఉదయ్, వెంకట్, శ్రీనివాస్, చందు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు స్థలం కబ్జా!

**మట్టితో కప్పి వేసిన ఆక్రమణదారులు**


**సబ్బవరం మండలంలో చెరువు మాయం..**

**అక్రమ నిర్మాణాలపై ప్రజలు ఆగ్రహం**

**అక్రమ కట్టడాలపై అధికారుల నిర్లక్ష్యం**







| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 54 | 100 | | 22.40 | Chikkalavani | 97 | 101.84 | 105104 | 88 | State Govt | Govt Land |
| 55 | 103 | 1 | 0.81 | Gayalu | | | | | | |
| 56 | 104 | 18 | 0.06 | Banjar | 103/10 | 103/19 | 103/17 | 100 | State Govt | Govt Land |
| 57 | 105 | 1 | 0.20 | Kaluve | Narapadu | 104 | 110109 | 100 | State Govt | Govt Land |
| 58 | 107 | | 0.48 | Kaluva | 109108 | 103 | 112113 | 104 | State Govt | Govt Land |
| 59 | 111 | 1 | 0.33 | Kaluva | Narapadu | 115/5 | 115 | 110 | State Govt | Govt Land |
| 60 | 114 | 18 | 0.31 | Cheruvu Mumpu | 114/17 | 120 | 116 | 113 | State Govt | Govt Land |
| 61 | 115 | 1 | 0.22 | Road | 115/13 | 118 | Narapadu | 115/2,3,4 | State Govt | Govt Land |
| 62 | 115 | 13 | 0.13 | Road | Narapadu | 115/20 | 118 | 111 | State Govt | Govt Land |
| 63 | 116 | 37 | 0.22 | Cheruvu | 116/36 | 120 | 120 | 114 | State Govt | Govt Land |
| 64 | 118 | | 0.90 | Road | | | Narapadu | 117116 | State Govt | Govt Land |
| 65 | 120 | | 37.32 | Badi Banda | 118/119 | 130127 | Narapadu | 81 | State Govt | Govt Land |
| 66 | 121 | | 0.98 | Rudra Bhoomi | 120 | 122 | 127 | | State Govt | Govt Land |
| 67 | 122 | | 4.02 | Vagu | | 128 | 127 | 123 | State Govt | Govt Land |
| 68 | 123 | 5 | 0.33 | Vagu | 30.75 | 125 | 126 | 123/6 | State Govt | Govt Land |
| 69 | 125 | | 1.17 | Kaluva | 19124 | 135 | 123126 | 68,77 | State Govt | Govt Land |
| 70 | 127 | 1 | 1.10 | Gayalu | 120 | 127/13 | 130 | 121 | State Govt | Govt Land |
| 71 | 128 | 4 | 3.43 | Gayalu | 128/2 | 136 | 132133 | 127 | State Govt | Govt Land |
| 72 | 136 | | 3.63 | Vagu | 122 | 65 | 128135 | 81 | State Govt | Govt Land |
| 73 | 137 | 2 | 0.42 | Kundakam | 136 | 138 | 135 | 136 | State Govt | Govt Land |
| 74 | 139 | | 2.38 | Vagu | 138 | Koduru | 145,141 | 65,64 | State Govt | Govt Land |
| 75 | 140 | | 0.95 | Gayalu | 141 | 169/5,170 | 142/19,20,21 | 170 | State Govt | Govt Land |
| 76 | 156 | 1 | 2.48 | Vagu | 153 | 160 | Narapadu | 155 | State Govt | Govt Land |
| 77 | 160 | 2 | 0.94 | Vagu | 156 | 163 | 161 | 157 | State Govt | Govt Land |
| 78 | 162 | 14 | 0.31 | Cheruvu | 162/8 | 163 | 162/17 | 161 | State Govt | Govt Land |
| 79 | 163 | 2 | 17.18 | Peradovuni Cheruvu | 144 | Narapadu | 162/14 | 164 | State Govt | Govt Land |
| 80 | 164 | | 4.86 | Gayalu | 163 | 176 | Narapadu | 165 | State Govt | Govt Land |
| 81 | 168 | | 1.24 | Vagu | 163 | 170 | 107 | 169 | State Govt | Govt Land |
| 82 | 170 | | 2.91 | Mam Cheruvu | 168/169 | Koduru | 165171 | 141139 | State Govt | Govt Land |
| 83 | 173 | 2 | 2.44 | Gayalu | 172 | 173/5 | 174 | Koduru | State Govt | Govt Land |
| 84 | 173 | 3 | 0.59 | Banjaru | 173/5 | 173/4 | 173/2 | 185 | State Govt | Assignement |

TAHSILDAR
Sabbavaram Mandal

**విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో.(క్విక్ టుడే న్యూస్);**

అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలంలో సర్వే నెంబరు:120./37.32 సెంట్లు సెటిల్మెంట్ అడంగల్ 22( ఏ) ఇ-(1)ఇ ఏ) ప్రభుత్వానికి చెందిన చెరువును అక్రమంగా కప్పివేసి ఆక్రమించుకున్న ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. చెరువు పరిధిలో మట్టిని పోసి, నీటి ప్రవాహాన్ని అడ్డగించి భూమిగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ చెరువు పరిధి గ్రామానికి ఎంతో కీలకమైనది. వర్షాకాలంలో వరద నీటిని నిల్వ ఉంచడమే కాకుండా, గ్రామ అవసరాలకు నీటిని అందించే ప్రధాన వనరుగా ఉపయోగపడేది. అయితే ప్రస్తుతం చెరువును క్రమంగా కప్పివేస్తూ ఆక్రమణకు పాల్పడడం వల్ల భవిష్యత్తులో తీవ్ర నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా చెరువు ఆక్రమణ వల్ల వర్షపు నీరు నిల్వ కాకుండా రోడ్లపైకి రావడం, కాలనీల్లో నీరు చేరడం, వరద ముప్పు పెరగడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని గ్రామ పెద్దలు చెబుతున్నారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు కనిపించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమంగా చెరువును కబ్జా చేసిన వాటి మీద అక్రమ కట్టడాలు చేయడం చాలా విశ్వేషణీయంగా జరిగింది. రెవెన్యూ కార్యాలయమైనటువంటి తాసిల్దారు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో అలాగే కొంతమంది రాజకీయ నాయకులు ప్రముఖులు లీడర్స్ దీని మీద జోక్యం చేసుకొని కొంతవరకు ముడుపులు చేజెక్కించుకున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కళ్ళు తెరిచి మీరందరిపై వెంటనే చర్యలు తీసుకుని, చెరువు సరిహద్దులను గుర్తించి పునరుద్ధరించాలని గ్రామస్థులు మానవ హక్కుల సంఘం డిమాండ్ చేస్తున్నారు. అలాగే చెరువులో ఉన్న కట్టడాలు అన్ని తక్షణమే నోటీసులు జారీ చేసి ఆక్రమణను తొలగించాలని కోరుతున్నారు.

# డ్రగ్ వద్దు.. పుస్తకాలు ముద్దు

**ఫిబ్రవరి 22న రన్ ఫర్ డ్రగ్ ఫ్రీ లైఫ్‌వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన తుంగతుర్తి రవి**

**పీర్జాదిగూడ, జనవరి22 (క్విక్ టుడే న్యూస్):**

విద్యార్థి దశలోనే డ్రగ్స్ మహమ్మారికి బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జీహెచ్‌ఎంసీ బోడుప్పల్ సర్కిల్ పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్‌వీ ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి అన్నారు. చదువుకోవాల్సిన వయసులో విద్యార్థులు తెలిసీ, తెలియక డ్రగ్ అలవాటు చేసుకుంటున్నారని, దీంతో తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలను దూరం చేస్తున్నారని తెలిపారు. గురువారం ఆయన సాయిప్రియ కాలనీలోని ఆర్‌వీ కన్‌స్ట్రక్షన్ కార్యాలయంలో రన్ ఫర్ డ్రగ్ ఫ్రీ లైఫ్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి 22న ఆదివారం నారపల్లిలోని భాగ్యనగర్ నందనవనం పార్కులో 16కే, 10కే, 5కే, 3కే రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని డ్రగ్ మహమ్మారిని తరిమికొట్టాల్సిన బాధ్యత ఉందన్నారు. అన్నింటికన్నా ఆరోగ్యమే ముఖ్యమని, ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరుకుంటున్నట్లుగా తెలిపారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, ప్రస్తుతం అనవసరంగా ఆస్పత్రుల్లో చేరి అడ్డగోలుగా డబ్బును ఖర్చుచేయొద్దని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి సహితం డ్రగ్ మహమ్మారిని నిర్మూలించేందుకు చర్యలు తీసుకున్నట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శాంతివనం రన్నర్స్ నిర్వాహకులు డాక్టర్ కట్ట శేఖర్, మహేందర్ రెడ్డి, సోమశేఖర్, నర్సింహానాయక్, జర్నలిస్టులు గోడిశాల సోమయ్య, రాజపేట నవీన్ చారి, జీఎం కిషోర్, ఉదయ్, వెంకట్, శ్రీనివాస్త, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# ఈడీ విచారణకు హాజరైన విజయసాయి

**దాదాపు 7 గంటలపై పాటో లిక్కర్ స్కామ్?పై విచారణ**

**హైదరాబాద్, జనవరి22 (క్విక్ టుడే న్యూస్):**

ఏపీ లిక్కర్ స్కాం కేసులో వైసీపీ మాజీ ఎంపీ విజయసాయి రెడ్డిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చేపట్టిన విచారణ ముగిసింది. హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో విజయసాయిని దాదాపు 7 గంటల పాటు అధికారులు ప్రశ్నించారు. విచారణలో భాగంగా లిక్కర్ పాలసీ రూపకల్పన, విధాన నిర్ణయాలు, అలాగే రహస్య ఆర్థిక లావాదేవీలపై ఈడీ ఆరా తీసింది. లిక్కర్ పాలసీకి సంబంధించిన సమావేశాలు తన సమక్షంలోనే మూడు సార్లు జరిగినట్లు విజయసాయి రెడ్డి ఈడీకి స్టేట్?మెంట్ ఇచ్చినట్లు సమాచారం. అదేవిధంగా.. విదేశాలకు నగదు తరలింపు అంశం, షెల్ కంపెనీల ఏర్పాటు, వాటి ద్వారా జరిగిన లావాదేవీలపై కూడా అధికారులు ప్రశ్నలు సంధించారు. షెల్ కంపెనీల ద్వారా అంతిమ లబ్ధిదారులు ఎవరు అనే అంశంపై ఈడీ ప్రత్యేకంగా వివరాలు కోరినట్లు సమాచారం. విచారణ సమయంలో ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన కొన్ని కీలక డాక్యుమెంట్లను విజయసాయి రెడ్డి ఈడీ అధికారులకు సమర్పించారు. ఈ మేరకు ఆయన స్టేట్‌మెంట్‌ను కూడా ఈడీ అధికారులు రికార్డు చేశారు.

